01ATP19F_01ATP19F.qxd 19-02-2024 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 20 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

అధికారుల కోసం గంటపాటు జడ్పి చైర్మన్ ఎదురు చూపులు
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

అధికారుల కోసం ఎదురు చూస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో ఉన్నతాధికారుల వ్యవహార శైలి ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది అనడానికి సోమవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ వారి కోసం గంటపాటు ఎదురు చూడటమే నిదర్శనంగా నిలుస్తోంది. జడ్పి పరిధిలో పని చేస్తూ మరణించిన 17 మంది ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ నియామకం ద్వారా ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించేందుకై జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌కు చేరుకున్నారు. కార్యాలయానికి బయల్దేరే సమయం లోనే తన సిసిల ద్వారా జడ్పి ఉన్న తాధికారులకు సమాచారం పంపించా రు. అయితే కార్యాలయంలోనే ఉన్నప్పటికీ జడ్పి కార్యాలయ ఉన్నతా ధికారులు దాదాపు గంటసేపు పైగా జడ్పి చైర్మన్ ఛాంబర్‌కు రాకపోవ డంతో వారికోసం జడ్పిచైర్మన్ ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగ నియామకాలు పొందేందుకై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు సైతం పడిగాపులు కాసస్తున్నా ఉ న్నతాధికారులు కనీసం మానవతా దృక్పథంతోనైనా స్పందించక పోవడం విమర్శలకు దారి తీస్తోంది. జడ్పిలో అత్యున్నత పదవి అయిన చైర్మన్‌కసం గతంలో అధికారులు ఎదురు చూసే పరిస్థితి ఉ ందని, అందుకు భిన్నంగా ప్రస్తుతం జడ్పిలోని ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నార న్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ జడ్పి చైర్మన్‌కే అధికారులు కనీస గౌరవం ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అన్న ప్రశ్నలు సమంజసం అన్నభావన సర్వత్రా వ్యక్తమవుతోంది. చివరకు గంట తర్వాత జడ్పి చైర్మన్ ఛాంబర్‌కు చేరుకున్న అధికారులు 5 నిమిషాల వ్యవధిలోనే కారుణ్య నియామక ఉత్తర్వులను అందించి కార్యక్రమం ముగించారు. ఏది ఏమైనా ఉన్నతాధికారుల వ్యవహార శైలి రోజురోజుకు క్షీణిస్తోందన్న భావన అన్ని వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వాలెంటీర్లు వారి సేవలు మరువలేనివి
- లోకేష్‌బాబు కుర్చీని మడత పెట్టాల్సిన అవసరం లేదు.. రాష్ట్ర ప్రజలు ఎప్పుడో టిడిపిని, మీ కుర్చీని మడతపెట్టేశారు - వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్

మాట్లాడుతున్న మంత్రి

పెనుకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వాలెంటీర్లు వారి సేవలు మరు వలేనివని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహి ంచిన వాలెంటర్లీకు వందనం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడంలో వాలెంటీర్ల పాత్ర కీలక మని వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను మాట తప్పకుండా అమలు చేస్తున్న నేత జగన్‌మో హన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, వాలెంటీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలతో మంత్రి

రాప్తాడు నుండి తిరుగు ప్రయాణంలో వినతులు స్వీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- సత్వరమే ప్రభుత్వం తరుపున సాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన సిఎం
- సిఎం ఆదేశాల మేరకు ఇద్దరికి ఆర్థిక సాయం అందించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

బాధితురాలికి 2 లక్షల చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


వికలాంగ బాధితురాలికి లక్ష చెక్కు అందచేస్తున్న డిఆర్‌ఒ రామకృష్ణారెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అనంతపురం జిల్లాలోని రాప్తాడు పర్యటనలో భాగంగా రాప్తాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వివిధ వర్గాల ప్రజల నుండి వినతుల్ని స్వీకరిస్తూ వారు చెప్పిన మాటలను శ్రద్ధగా ఆలకించి వారి సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించారు. వెంటనే ప్రభుత్వం తరుపున బాధితులకు సాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం అనంతపురం కలెక్టర్‌లోని రెవెన్యూ భవనంలో ఇద్దరు బాధితులకు చెక్కులను జిల్లా కలెక్టర్ అందచేశారు. అనంతపురం నగరంలోని కమలానగర్‌కు చెందిన పర్లపాటి సుజాత మాట్లాడుతూ తన భర్త చనిపోయాడని, తన ఇద్దరు పిల్లలు, తనకు ఆరోగ్య పరిస్థితి బాగులేదని, ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమ ంత్రిని అభ్యర్థించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితురాలు పర్లపాటి సుజాతకు 2 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు. అలాగే సుజాతకు ఇంటి పట్టాల ఇవ్వాలని, ఆరోగ్యశ్రీకార్డు అందించాలని, ఫించన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే నగరంలోని విద్యుత్‌నగర్‌కు చెందిన రాచూరి ఝాన్సీ మాట్లాడుతూ తాను వికలాంగురాలినని, తమకు ఆర్థిక సాయం చేయాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితురాలు రాచూరి ఝాన్సీకి లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి అందచేశారు. బాధితురాలకి ఆరోగ్యశ్రీ కార్డు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకోవాలని బాధితులకు సూచించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ సమస్యను చెప్పుకున్న వెంటనే తమను ఆదుకున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్ యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదు
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషన్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డిఆర్‌డిఎపిడి నరసిం హారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికా రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 254 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలపరిష్కారంలో ఎలాంటినిర్లక్ష్యం వుండరాదని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీల ను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామాపిడి వేణుగోపాల్‌రెడ్డి, ఎల్‌డిఎం సత్యరాజ్, డిపిఒ ప్రభాకర్‌రావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, వికలాంగుల సంక్షేమ సంఘం ఏడి రసూల్, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, డిఎస్‌ఓ శోభారాణి, మెప్మా పిడి విజయలక్ష్మి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహసాన్‌బాష, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లనాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ క్షమాపణ చెప్పాలి
- ఫోటో గ్రాఫర్‌పై దాడి చేసిన వారి మీద చర్యలు తీసుకోవాల్సిందే.. - జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా టిడిపి నేతలు

జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా టిడిపి నేతలు , ఫోటో గ్రాఫర్ కృష్ణను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

సీఎం జగన్‌రెడ్డితోపాటు ఆయనకు కొమ్ముకాసే రౌడీ మూకలు చేతనైతే మాతో పోరాడాలి, కానీ జర్నలిస్టులపై దాడులు చేయడమేంటని మాజీ మ ంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేయడాన్ని ఆమె ఖండించారు. అనంతపురం నగరంలోని పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను టిడిపి నాయకులతో కలిసి ఆమె పరామర్శించారు. కృష్ణ కుటుంబానికి ధైర్యంచెప్పారు. కృష్ణ ఆరోగ్యం మెరుగుపడే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆ తర్వాత మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, ఉరవకొం డ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి, అనంత పురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, టిడిపి నేతలుశ్రీధర్‌చౌదరి,ఆలంనరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, సాలార్‌బాషా, రాజీవ్‌రెడ్డి, దేవళ్ల మ ఉరళీ ఇతర టిడిపి నాయకులతో కలిసి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. మీ న్యాయమైన పోరాటానికి తాము కూడా అండగా ఉంటామని టిడిపినేతలు స్పష్టంచేశారు. అనం తరం టిడిపి నాయకులతో కలిసి జిల్లా ఎస్పీని ప్రత్యేకంగాకలిసి అనంతపురం ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై జరిగినదాడి సంఘటనను వివరించారు. అక్కడున్న పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అభిప్రాయ పడ్డారు.అయితే సెల్ఫోన్ సిగ్నల్స్ లేని కారణంగా తమకు సమాచారం ఆలస్యంగా అందిందని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం మాజీ మ ంత్రులు పరిటాల సునీత, శ్రీనివాసులు, టిడిపి నేతలు బికె.పార్థసారథి, ప్రభాకర్‌చౌదరి మాట్లాడు తూ.. రాప్తాడు సభలో వైసీపీ రౌడీ మూకలు ఆటవికంగా ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధం సభలో మధ్యం సేవించి వందలాదిమంది రౌడీమూకలు పేట్రేగి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి నాయకుని ఆదేశానుసారంగానే జరిగాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని విలేకరులు ఫోటో గ్రాఫర్లు తమ విధి నిర్వహణలో భాగంగానే ఫోటోలు తీస్తుంటారని, అలాంటి దానికే మీరు దాడులు చేస్తే ఇక ప్రజాస్వామ్యం ఎ క్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. ఈ రోజు కృష్ణపై జరిగిన దాడి రేపు మరో జర్నలిస్టుపై కూడా జరుగుతుందని, అందుకే జర్నలిస్టులంతా ఏకం కావాలని ఆమె పిలుపునిచ్చారు. తాము ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని అన్నారు. కృష్ణపై దాడి చేసిన వారి మీద నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. నామమాత్రపు కేసులతో సరి పెడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్‌తోపాటు వైసీపీ నాయకులకు తెలుగుదేశం పార్టీ వారే టార్గెట్ అని మీకు చేతనైతే మాతో పోరాడాలని మీ ప్రతాపం ఏంటో మాతో తేల్చుకోవాలని సునీత సూచించారు. అంతేకానీ నిస్సహాయ స్థితిలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేస్తుంటే ఇక చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మరో రెండు నెలల్లో ఈ దుర్మార్గపు పాలన పోతుందని అప్పుడు కచ్చితంగా ఇలా దాడులు చేసిన వారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు.

సార్వత్రిక ఎన్నికలకు 11 వేల మంది సిబ్బంది
- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు -నమూనా పోలింగ్ బూత్ ప్రారంభం

నమూనా పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి , ఓటు వేసి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు 11వేల మంది సిబ్బందిని నియమించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట స్విప్ ఆధ్వర్యంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తుండడంతో చాలా మంది ఓట్లు పోయాయని, మేము కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నాం వస్తాయా? రావా?అని ఎవరికి ఓటువేసినా ఇవిఎం లోపాల తో వేరొకరికి ఓటు పడుతుందన్నఅపోహలు వద్దన్నారు. ప్రతిఒక్కరూ కలెక్టరేట్‌లోని నమూనా పోలింగ్ కేంద్రాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05:00 గంటలవరకు సందర్శించవ చ్చని, అపోహలను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. నమూనా పోలింగ్ కేంద్రాల్లో వాడు తున్న ఈవిఎంలు కేవలం ప్రజల అవగాహన నిమిత్తం మాత్రమే ఉంచామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తి అవగాహనతో పోలింగ్‌లో పెద్ద ఎత్తున పాల్గొనా లన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆరునియోజక వర్గాలతోపాటు రాప్తాడులోని మూడు మండలాలు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి 1561 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 11 వేల మంది సిబ్బంది అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రధాన కేంద్రాల్లో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, గోరంట్లలో 3నియోజకవ ర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను మాంటిస్సోరి హైస్కూల్ నందు స్థల సేకరణ చేయడం జరిగిందని, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాలకు సంబంధించికౌంటింగ్ జరుగు తుందని తెలిపారు. అలాగే లేపాక్షిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు కౌంటింగ్ కేంద్రానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, అక్కడ పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్‌నిర్వహణకుచర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఈవిఎంలను భద్రపరచడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిఅమలుకు సిబ్బందిని నియమించడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఒక్కోక్క పోలింగ్ కేంద్రంలో ఈవో, ఎపిఒ ముగ్గురు ఓపిఓలు ఉంటారని తెలిపారు. ఇప్పటికే ఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, సిద్ధం చేయడం జరిగిందన్నారు. విధులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను నియమించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్యాంకులు, బీమ, తపాలవంటి ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. 20 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ విధానం అమలుచేస్తున్నామన్నారు. ప్రతిపోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిక్షెము క్షుణ్ణంగా పరిశీ లించి పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామ న్నారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, నూతన ఓటర్లందరూ ప్రతిఒక్కరూ ఈ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి రాబోయే ఎన్నికల యందు మీ ఓటు ఎలా వేసుకోవాలి? అన్నదానిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బ్యాలెట్ యూనిట్ ఎలా ఉంటుంది? క్యాబిన్ ఎలా ఉంటుంది? సీక్రెట్‌గా ఓటు ఎలా వేయాలి? అన్న అంశాలను నేర్చుకవచ్చని అందుచేత ప్రతి ఒక్కరూ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, స్విప్ అధికారి శివరంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు వాసి సుబ్బర హరికృష్ణకు ఈసీ కౌన్సిల్ గ్లోబల్ అవార్డు

ఆత్మకూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ సుబ్బర హరికృష్ణకు అరుదైన అవార్డు లభించింది.ఆత్మకూరు చెందిన మాజీ సర్పంచ్ సుబ్బర రామాంజినేయులు కుమారుడు సుబ్బర హరికృష్ణ సాఫ్ట్‌వేరు బెంగళూరులో హ్యాకర్ బుక్ టెక్నాలజీ సాఫ్ట్‌వేరు సంస్థను ప్రారంభించారు.వీటితో పాటు తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో సైబర్ సెక్యూరిటీపై యువకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పించాడు.2019 సం,కరోనా సమయంలో ఆత్మకూరు కేంద్రంలో వివిధ ప్రాంతాలుకు చెందిన నిరుద్యోగులకు ఉచితంగా వందలాది మంది యుకులకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపారని పలువురు పేర్కొన్నారు.సాఫ్ట్‌వేరు హరికృష్ణ ఇచ్చిన శిక్షణతో సైబర్ సెక్యూరిటీలో ఎక్కువ మంది శిక్షణ పొందిన వారు విదేశాల్లో ఉద్యోగాలు పొందుటకు హరికృష్ణ కృషిచేశారని పలువురు హర్షంవ్య క్తంచేశారు. సాఫ్ట్‌వేర్ హరికృష్ణ ఇచ్చిన శిక్షణతో ప్రపంచ వ్యాప్తంగా 15 వేలు మందికి,అనంతపురం జిల్లా వ్యాప్తంగా 5 వేలు మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొందారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా 146 దేశాలల్లో సైబర్ సెక్యూరిటీలో అత్యుత్తమ శిక్షణ,మరియు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సృష్టించి రెండు అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సెక్యూరిటీ శిక్షణ ఇవ్వడంతో ప్రపంచంలోనే అతిపెద్ద సర్టిఫికెషన్ సంస్థ ఈసీ కౌన్సిల్ ఉత్తమ సెక్యూరిటీ ఇన్‌స్ట్రక్టర్‌గా సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆత్మకూరు యువకులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.తన విజయానికి కారణమైన హాకర్ బుక్ టీం సభ్యులు,విద్యార్థులు,ఐటీ నిపుణులకు సుబ్బర హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.


ఈసీ కౌన్సిల్ గ్లోబల్ అవార్డు పొందిన సుబ్బర హరికృష్ణ

అభివృద్ధిపై చర్చించకుండానే విమర్శలకు ఆజ్యంపోసిన సైకో జగన్‌రెడ్డి

- ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సిద్ధం సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరై అభివృద్ధిపై వివరించాలి కానీ చంద్రబాబు నాయుడును విమర్శించడానికి సిద్ధం సభను ఏర్పాటు చేసుకున్నారని కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ప్రశ్నించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం, మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది సమీపంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొని వైసీపీ ప్రభుత్వంలో వృథాగా పడివున్న పంపుల వద్ద ఉమా మహేశ్వరనాయుడు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలో అనంతపురం జిల్లాకు ఏవిధమైన అభివృద్ధి సాధించాడో రైతులకు ఏమి పథకాలు అందించారో వివరించాల్సింది పోయిచంద్రబాబును విమర్శించడానికే సిద్ధం సభను ఏర్పాటు చేసినట్లుఉందేమో అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధికి ఇప్పుడు మీ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి చర్చించడానికి మేము సంసిద్ధమని వేదిక మీరు చెప్పినా ప్రదేశంలోనే ఏర్పాటు చేసుకొని అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ విసిరారు.

దాడి చేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఉన్నం హనుమంతరాయచౌదరి

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఉన్నం క్యాంపు కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. నిన్నటి రోజున సీఎం జగన్ సిద్ధం సభలో విలేకరిపై మూకుమ్మడిగా దాడి చేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి డిమాండ్ చేశారు. జగన్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా విలేకరి ఫోటోలు తీస్తుండగా అల్లరి మూకలు విచక్షణా రహితంగా దాడిచేయడం హేయమైన చర్య అని, పోలీసులు చూస్తుండగా దాడి చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, ఆధారాలు ఉన్నా అల్లరి మూకలను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. వెంటనే వైసీపీ అల్లరి మూకలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ అర్జీ శివశంకర్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహిమాన్, మాల్లిపల్లి నారాయణ, కొండయ్యచౌదరి, మాజీ డీలర్ ఇటుకుల రామాంజినేయులు, మాజీ ఎంపి తదితరులు పాల్గొన్నారు.

20న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

చల్లా కిషోర్‌చౌదరి

ఏపి, జేఏసీ పిలుపు మేరకు నేడు జిల్లాకలెక్టర్‌ల ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం అని జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘం కార్యనిర్వహక కార్యదర్శి, కణేకల్ ఏపి, ఎన్‌జిఓ అసోసియేట్ అధ్యక్షులు చల్లా కిషోర్‌చౌదరి పిలుపు రేపటి రోజు అనగా ఫిబ్రవరి 20వ తేది మంగళవారం అనంతపురం జిల్లా కల్టెరేట్ దగ్గర, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఆధ్వర్యంలో, ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోర్కెల సాధనంలో భాగంగా జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలనిచల్లా కిషోర్ చౌదరి, సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ సమావేశంలో కార్యదర్శి బి.ఆనందరాజు, రాజేష్, మణికంఠ, ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కె.హనుమంతప్ప, ఎపిటిఎఫ్ వెంకటేష్, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

సింగల్‌ఫేస్ మోటర్ బిగించిన దృశ్యం

మండంలోని యస్ కొండాపురంలో ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్న వడ్డేకాలనీ, యస్‌సికాలనీ ఎత్తు ప్రదేశంలోవున్నం దున తాగునీరు సరిగా ప్రజలకు అందడంలేదన్న విషయం తెలుసుకొన్న సర్పంచ్ మల్లేల వనిత మల్లికార్జున తాగునీరు కోసం సింగల్‌ఫేస్ మోటర్‌ను బిగించి తాగునీటి కష్టాలు ప్రజలకు లేకుండా చేశారు.

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తున్నాం...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా రాప్తాడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలో ఆదివారం ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం అమానవీయమని ఈ ఘటనను సింగల్ విండో మాజీ అధ్యక్షుడు పోరి మల్లికార్జున తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలో వార్త విలేఖరితో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు వెంటనే దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు. ఫోటోగ్రాఫర్ పై వైసీపీ అల్లరి మూకలఉ అత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఈ ఘటన జరుగుతున్న సమయంలో పోలీసులు ఘటన ప్రాంతంలో ఉన్నప్పటికి ప్రేక్షక పాత్ర వహించారని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం కాదా అని ఆయన పోలీసుల తీరును ప్రశ్నించారు. ఈ ఘటనకు పాల్పడిన వైకాపా రౌడీలను పోలీసులు గుర్తించి తక్షణం అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

విలేఖరి పై దాడి అమానుషం....

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండాపురం కేశవరెడ్డి ఫైల్‌ఫోటో

ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకృష్ణపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండాపురం కేశవరెడ్డి వాఖ్యానించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సొమ్ముతో సిద్ధం సభ ఏర్పాటు చేసి జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ మూకలతో మీడియా పై దాడి చేయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు సొమ్ముతో సిద్ధం సభ నిర్వహించి వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అంతులేకుండా పోయిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజల గొంతును సమాజానికి వినిపింస్తు నిజాన్ని నిర్భయంగా చూపిసునతన్నటువంటి ప్రజాస్వామిక వాధులను ప్రజల్లోకి నిజాలను తీసుకెళ్లేటువంటి వారిని దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడుతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

జర్నలిస్టు కృష్ణపై దాడిచేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి....

- డి.హీరేహాళ్ మండల ప్రతికా విలేకర్ల ఆధ్వర్యంలో ఆందోళన... - జర్నలిస్టులకు రక్షణ కల్పించాలంటూ తహాసీల్దార్, ఎఎస్పైలకు వినతిపత్రాలు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

తహాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న విలేఖర్లు, సీపీఐ, సీపీఎం నాయకులు

అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ముఖ్యమంత్రి నిర్వహించిన సిద్ధం సభలో ఫోటో జర్నలిస్టు కృష్ణ పై విచక్షణారహితంగా దాడిచేసిన సంఘటనపై విలేఖరులు ఖండిస్తూ ఆందోళన చేపట్టడం జరిగింది. హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సోమవారం డి.హీరేహాళ్ మండల పత్రికా విలేఖర్ల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై హత్యాయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. కృష్ణపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టాలని విలేకరులు తహాసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డి, ఎఎస్పై రామ్మోహన్‌లకు వినతిపత్రం అందజేసి ఇలాంటి ఘటనలఉ పునరావతం కాకుండా చూడాలని కోరారు. సీపీఎం, సీపీఐ, రైతు సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులతో కలిసి మండల కేంద్రం నందు నిరసన ర్యాలీ నిర్వహించారు. తహాసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం, పోలీస్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన పాశవిక దానిని ఖండించారు. సీపీఐ, సీపీఎం ఇతర ప్రజా సంఘాల వారు జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మల్లయ్య, బాస్కర్, సిద్దేష్ నాయక్, మర్రిస్వామి, ప్రకాష్, శివప్రసాద్, బసవరాజు, సీపీఎం, సీపీఐ నాయకులు మల్లికార్జున, లోకేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పై రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేస్తున్న విలేకర్లు, ప్రజా సంఘాల నాయకులు..

నివాళలర్పించి సంతాపం తెలిపిన బండి...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు...

రాయదుర్గం పట్టణంకు చెందిన బంగారు నగలు వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చిందనూరు నగేష్(50) అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందారు. ఆయన మరణించిన సమాచారం అందుకున్న రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్ణప్ప, ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మిత్రులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని మృతుడి స్వగృహం చేరుకొని ఆయన బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మంచి వ్యక్తి, ఆత్మీయులు మృతి చెందడం బాధాకరంగా ఉందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన వెంట మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులపై దాడులు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం...

జర్నలిస్టు శ్రీకృష్ణ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.... ఏపియుడబ్లుజే ఆధ్వర్యంలో ర్యాలీ.....

రాయదుర్గం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు....

గత నాలుగున్న రేళ్లలో జర్నలిస్టులపై జరుగుతున్న ధాడులు ప్రభుత్వం అసమర్థత అని రాయదుర్గం ఏపియుడబ్లుజే ఖండించింది. ఈ మేరకు సోమవారం అనంతపురంలలో జర్నలిస్టు శ్రీకృష్ణ పై ధాడికి నిరసనగా రాయదుర్గంలో ఏపియుడబ్లుజే అధ్యక్షుడు కమలాక్షుడు, కార్యదర్శి గురురాఘవేంద్ర, ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజా సంఘాలు సిపిఐ, సిపిఎం, జనసేన, ఎంఆర్‌పిఎస్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం తహాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహాసీల్దార్ చిట్టిబాబుకు, పోలీస్‌స్టేషన్లో సీఐ శ్రీనివాసులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ముఖ్యమంత్రి నిర్వహించిన సిద్ధం సభలో ఫోటోజర్నలిస్టు శ్రీకృష్ణ పై విశక్షణా రహితంగా ధాడిచేసి హత్యాయత్నంకు పాల్పడిన వైకాపా రౌడీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేఖర్లపై ధాడులు చేస్తే జైలు శిక్షతో పాటు రూ.50వేలు జరిమానా విధించే కోర్టు తీర్పులను తూచాతప్పకుండా అమలు చేయాలని ఏపియూడబ్లుజే గౌరవాధ్యక్షులు జయప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ మంజునాథ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొట్రేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజినేయులు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ తదితరులు పాల్గొని కృష్ణ పై జరిగిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ నింధితులను అరెస్టుచేసి కఠినంగా శిక్షణించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్లుజే ఆర్గనైజింగ్ సెక్రెటరి ఖాజాహుసేన్, ఉపాధ్యక్షులు రఘు, రుద్రముని, రామాంజినేయులు, బాషా, రాము, భక్తవస్తల, ఎర్రిస్వామి, లోకనాథ్, నాగబూషణ, ఈరన్న, సవరప్ప, ప్రకాష్, విరుపాక్షి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వం అని రైతులకు అన్యాయం

శెట్టూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే వైసీపీ ప్రభుత్వం రైతులు తీవ్ర అన్యాయం చేసిందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి విమర్శించారు. సోమవారం మండల పరిధలోని మాలేపల్లి గ్రామంలో తేదేపా పార్టీ ప్రకటించిన బాబూషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు చీర, పసుపు,కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కవిత, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ సర్పంచు చెన్నారెడ్డి, ప్రసాద్, గంగాధర్, టీచర్ శివన్న, పరమేష్, వన్నూరప్ప, మజ్జిగ రామాంజి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

పూజలు నిర్వహిస్తున్న మెట్టు

పట్టణానికి చెందిన బిటి. గోవిందరాజులు, బిటి శివప్రసాద్‌ల నూతన గృహ ప్రవేశానికి మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం హాజరైయారు. ఈ సందర్భంగా వారు నూతన గృహంలో సత్యనారాయణ వ్రతం చేపట్టడంతో ఆ పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే విందులో పాల్గొని విందు చేశారు. ఈ కార్యక్రమంలో హోన్నే మల్లికార్జున, ఆర్‌టి కాంతరెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కన్వీనర్ చిక్కన్నని పరామర్శించిన మెట్టు గోవిందరెడ్డి...

కణేకల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ఆసుపత్రిలో చిక్కన్నని పరామర్శిస్తున్న మెట్టు గోవందరెడ్డి

కణేకల్లు మండలం కణేకల్లు క్రాస్ ఆర్డీటి హాసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కణేకల్లు వైయస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్నని వైయస్‌ఆర్‌సీపీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం పరామర్శించారు. డాక్టర్లతో ఆలూరు చిక్కన్న ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఏమీ అధైర్య పడవద్దని, నీకు వైయస్‌ఆర్ కుటుంబం అంతా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ తిరుగుతున్న చిక్కన్నకు ఇలా అవడం దురదృష్టకరమన్నారు. త్వరగా కోతుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ....

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం..

యేసుక్రీస్తు దేవుని దయతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, యేసుక్రీస్తు దేవుని సందేవాలు సువార్తను అందజేసి ప్రపచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తునట్లు సంఘం నాయకులు పి.జాన్‌పాల్ పేర్కొన్నారు. సోమవారం మడలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో షాలేము ప్రార్థన మందిరం ద్వారా దేవుని మహాకృపలో కొంతమంది పేదలకు దుప్పట్లు అందించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తూ దేవుడు సమస్త మానవాళికి జీవము, ఊపిరిని అనుగ్రహింపజేసి ప్రతి ఒక్కరూ శాంతి సమాదానాలతో, సన్మార్గాలతో, ఆత్మ సంబంధమైన వరములతో, సంతోషాలతో ఉల్లాసమైన జీవితము అనుభవించాలన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు పిల్లలపల్లి జైపాల్, ఉరవకొండ పౌలు మరియు దేవిడ్‌పాల్, వినయ్ శాలిమోషే సంఘ కాపరి పి.జాన్సన్, సముయేలు మనోహర్, సువార్తకులు గోనబావి ఎస్.ప్రసాద్, రాయదుర్గం ఆంజినేయులు, లింగరాజు, మనోహర్, విజయ్, దేవిడ్, రవిరాజ్, శివమ్మ, మాధురి, దివ్య, రుతమ్మ, అనేక మంది పాల్గొన్నారు.

జర్నలిస్టు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.... కణేకల్లు జర్నలిస్టుల సంఘం

సంఘీభావం తెలిపిన తెదేపా, సీపీఐ, సీపీఎం, జనసేన, బిజెపి...

కణేకల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

నిరసన తెలుపుతున్న విలేఖర్లు, ప్రజా ప్రతినిధులు...

కెవొరావొన్ జర్నలిస్టు పై రాప్తాడు సిద్ధం సభలో జరిగిన దాడిని కణేకల్లు జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించింది. సోమవారం స్థానిక బస్టాండ్ ఎదురుగా సర్కిల్ నందు జర్నలిస్టుల రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టులకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ, సీపీఐ పార్టీ, సీపీఎం పార్టీ, జనసేన, బిజెపిలు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షుడు కోరి గోవర్ధన్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మరియప్ప, సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి అనుసంధానంగా ఉండే జర్నలిస్టులపై కొందరు వికృత మృగాలు సిద్ధం సభలో కృష్ణ అనే ఫోటోగ్రాఫ్ విలేకరి పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగ సభలో జరగడం రాష్ట్ర చరిత్రలోనే మొదటి సారి అన్నారు. పత్రికలు ఏవైనా నిజాన్ని నిర్భయంగా రాసే స్వేచ్ఛ హక్కు జర్నలిస్టు ఉందని, వారిపై దాడి చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహాసీల్దార్ ఇంద్రరాణికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేలూరి మరియప్ప, కన్వీనర్ లాలెప్ప, బసవరాజు, అనంతరాజు, బిటి రమేష్, బిజెపి మల్లయ్య చౌదరి, సిపిఐ గౌసీపర, శర్మాను, బషీర్, సిపిఎం కోరి నాగరాజు, విలేఖర్లు ప్రకాష్‌రాయల్, ఫకృద్దీన్, అబ్దుల్‌రౌఫ్, శ్రీనివాసులు, క్రిష్ణప్ప, కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడి హేయమైన చర్య

లేపాక్షి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న విలేకరులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం మహాసభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి గూండాలు దాడి చేయడం హేయమైన చర్యని మండల విలేకరులు, టిడిపి కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకులు, సిపిఐ, సిపిఎం నాయకులు ఖండిస్తూ తహశీల్దార్ బాల నరసింహులుకు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ముఖ్యమంత్రి సమావేశం ఫోటోలు చిత్రీకరించడానికి ఫోటో గ్రాఫర్ కృష్ణ సన్నద్దమవుతున్న సమయంలో వైసిపి అల్లరి మూకలు అతనిపై దాడి చేయడం మానవత్వానికి మాయని మచ్చన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు విలేకరిపై దాడి చేసినా దాడిలో పాల్గొన్న వైసిపి అల్లరి మూకలను అరెస్ట్ చేసి జైలులో పెట్టాలన్నారు. ఇకపై విలేకరులపై దాడి చేసేందుకు కూడా భయపడే విధంగా వారిని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలేకరులు గోవర్ధన్‌బాబు, సందీప్‌కుమార్, నాగేంద్ర, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సర్పంచు సిద్దార్ధ, ఎంపిటిసి గంగాధర్, షెక్షావలి, నాగరాజు, ఆంధ్రజ్యోతి విలేకరి నాగభూషణం , ప్రజాశక్తి విలేకరి అశోక్, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సిపిఎం నాయకులు ప్రవీణ్‌కుమార్, నరసింహులు, లేపాక్షి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సదురుద్దీన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామచంద్రారెడ్డి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త


రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హిందూపురం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది రామచంద్రారెడ్డి ఎంపిక కావడంతో సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందాద్, ఎస్ఆర్ ఆంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పాల్తూరులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విడపనకల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

మండలంలోని పాల్తూరు గ్రామం లో సోమవారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పయ్యా వుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్ర మైన లేపాక్షిలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడు కలను సోమవారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి వీరభద్ర ఆలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సెంట్రల్ సీ

03ATP19_03ATP19.qxd 19-02-2024 PM 11:32 Page 1

వాలెంటీర్ల సేవలు అభినందనీయమం

- రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి,నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న సమన్వయ కర్త వీరాంజినేయులు

వాలెంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వాలెంటీర్ల సేవలను రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అభినందించారు. సోమవారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వాలెంటీర్ల సన్మాన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి,నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు నియోజ కవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, జడ్పి చైర్పర్సన్ బోయ గిరిజ మ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ఎంతో గొప్ప ఆలోచనతో సచివాల య వ్యవస్థను జగన్ ప్రవేశ పెట్టారని, వాలెంటీర్ల సేవలను గుర్తించి ప్రభు త్వం భవిష్యత్తులో వారికి మరింత మేలు చేకూర్చేలా కార్యచరణ రూపొం దించా రన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజ ల్ని ఇబ్బందులకు గురి చేస్తే జగనన్న ప్రభుత్వంలో నేరుగా వాలెంటరీ వ్యవ స్థతో ఇంటి దగ్గరకే సంక్షేమపాలన అందిస్తున్నామన్నారు. సంక్షేమ పాలన ఇంటి వద్దకు రావాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అనంతరం వీరాంజినేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన వాలెంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు వాలెంటీర్ల వ్యవస్థపై అసత్య ప్రచారం చేస్తున్నా రన్నారు. వాలెంటీర్ల వ్యవస్థతో నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇలాంటి పరిపాలన మరోసారి రా వాలంటే జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. జగన్ పరిపాలన చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం ఆనందంగా ఉందని, వాలెంటీర్ వ్యవస్థతో ప్రతిపక్షాలకు భయం కలుగుతోందని, మరోసారి ప్రజల ను మోసం చేడయానికి ఎన్నికల సమయంలో చేస్తున్న ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడదామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. అనంతరం వాలెంటరీ సేవలను ప్రభుత్వం గుర్తించి ఐదు మందికి సేవా రత్న ఒక్కొక్కరికీ రూ.45 వేలు, 236 మందికి సేవా మిత్ర 15వేలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేయడంతోపాటు వాలెంటీర్లకు బ్యాడ్జిలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఏపి నాటక అకాడమి చైర్పర్సన్ ప్రమీళ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ అలీబాషా, సర్పంచు వెంకట రాము డు, ఎంపి డిఓ బివి.రమణ, వైఎస్ఆర్‌సిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడులను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడండి

- రాప్తాడు సిద్ధం సభలో ఓ దినపత్రిక, టివి చానల్ ఫోటోగ్రాఫర్‌లపై దాడి హేయమైన చర్య

- దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిప్యూటీ తహశీల్దార్‌కు విన్నవించిన పాత్రికేయులు

ఎమ్మెల్సీ వినతిపత్రం అందజేస్తున్న జేఎన్‌టియు ఉద్యోగులు

పామిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాత్రికేయులపై దాడులు, దౌర్జన్యాలను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పామిడి పాత్రికేయుల సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరైన సిద్ధం సభలో అధికారపార్టీ వారు ఓ దినపత్రిక, టివి-5 చానల్ ఫోటోగ్రాఫర్‌లపై దాడి చేయటం హేయమైన చర్య అని దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామంటూ వెంటనే దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలని సోమవారం పామిడి పాత్రికేయులు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికారంగం ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతుందని ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పాత్రికేయులు విధులు నిర్వరిస్తూ ప్రజల సమస్యలను అధికారయంత్రాంగం ద్వార ప్రభుత్వానికి తెలియజేయటం జరుగుతుంద న్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజాభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులకు రాజకీయాలను ఆపాదిస్తూ దాడులు దౌర్జ న్యాలకు దిగటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు ఏవైనప్పటికీ వాటికి సంబందించిన వార్తలను ఎలాంటి కల్మషం లేకుండా ప్రచురిస్తూ పాత్రికేయులు తమ వృత్తి ధరా మ్మన్ని పాటిస్తుంటారని పత్రికారంగం లేకుంటే ఎలాంటి వ్యవస్థ మనుగడ సాధించలేదన న్నది జగమెరిగిన సత్యం అన్నారు.

ఇటీవల కాలంలో పాత్రికేయులపై దాడులు దౌర్జన్యాలు అధికం అయ్యాయని ప్రస్తుతం రాప్తాడు వైసీపీ సిద్ధం సభలో అధికారపార్టీ వారు ఓ దినపత్రిక, టివి-5 చానల్ ఫోటోగ్రాఫర్‌లపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలాంటిదని అభివర్ణించారు. ఇప్ప టికైనా ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి పాత్రికేయులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికడు తూ రాప్తాడు వైసీపీ సిద్ధం సభలో ఓ దినపత్రిక, టివి-5 చానల్ ఫోటోగ్రాఫర్‌లపై దాడికి పాల్పడ్డ అధికారపార్టీ వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తూ మరోసారి ఇలాంటి సం ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతూ పత్రికా స్వేచ్ఛను, ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని కోరారు. ఇదిలా వుండ గా రాప్తాడు వైసీపీ సిద్ధం సభలో ఓ దినపత్రిక, టివి చానల్ ఫోటోగ్రాఫర్‌ల పై వైసీపీ నాయకుల దాడిని నిర శిస్తూ గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు ఆపార్టీ నాయకులు రాజేష్ నాయక్, పాళ్యం నారాయణస్వామి, పల్లె శ్రీనివాసులు, ఆనంద్, సుదర్శన్, వెంకటేష్, మల్లేశ్వర్‌రెడ్డి డిప్యూటీ తహ శీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన డిప్యూటీ తహశీల్దా ర్ లక్ష్మినారాయణరెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్ర మంలో పాత్రికేయుల సంఘం సభ్యులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు, పుంజా మురళీకృష్ణ, శివ ప్రసాద్, లాలు, కాళాపురం నాగరాజు, రఫీ, వాల్మీకి గోపాల్, నరేష్, విజయ్, మేకల సుబ్బన్న, రాచేపల్లి శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యా సమస్యలను పరిష్కరిస్తాం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి

ఎమ్మెల్సీ వినతిపత్రం అందజేస్తున్న జేఎన్‌టియు ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పర్యటనను విచ్చేసిన ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎం.వి. రామచంద్రారెడ్డి సోమ వారం శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీ, జెఎన్‌టియు యూనివర్సిటీలను సందర్శించారు. ఆయా యూనివ ర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు, వివిధ ఉద్యోగులు వారి సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆయా యూనివర్సిటీల విసిలతోనూ, రిజిస్ట్రార్‌లతో చర్చించి వారి సమస్యలను త్వర గా పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధజకారి బి.వర లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఈడి అనంత పురం జిల్లాలో విద్యా వ్యాప్తికి సహకరించాలని ఎమ్మెల్సీని కోరగా, ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరి స్తామని త ఎలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యాయ జేఏసి నాయకులు అశోక్‌కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవిందరెడ్డి, రవీంద్రా రెడ్డి, తిమ్మారెడ్డి, జగన్, రవి, కృష్ణరెడ్డి, నాగేంద్ర గౌడ్, అపుస్మా జిల్లా అధ్య క్షులు పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్యకర్తలకు నివాళులు అర్పించిన ఆలూరు సాంబశివారెడ్డి

నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త వెంకటరెడ్డి (84) అనారోగ్యంతో జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. గార్లదిన్నె మండల పరిధిలోని కేశవాపురం గ్రామం లో వైకాపా కార్యకర్త కె.ప్రతాప్‌రెడ్డి (67) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి సోమవారం వారి స్వగృహాలను సందర్శించి మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌టియు రాష్ట్ర కమిటీలో జిల్లాకు చోటు

సూర్యుడు, చంద్రశేఖర్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఎస్‌టియు 77వ కౌన్సిల్ సమావే శంలో అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూ ర్యుడు, రాష్ట్ర కార్యదర్శిగా కె.చంద్ర శేఖర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పట్ల ఎస్టఇయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజి నేయులు, కోశాధికారి ప్రసాద్ సోమవారం ఒక ప్రటన ద్వారా తెలిపారు.

దాడిచేసిన వారిపై హత్యయత్నం కేసు నమోదు చేయాలి

ఫిర్యాదు చేస్తున్న బెస్త సేవా సంఘంనేతులు

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

సిద్ధం బహిరంగ సభలో తన వృత్తి రీత్యా వెళ్లిన బెస్త కృష్ణ ఫోటో గ్రాఫర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచన వారిపై హత్యయత ంన కేసు నమోదు చేయాలని బెస్త సే వా సంఘం నాయకులు భాస్కర్, కెవి. రమణ తదితరులు డిమాండ్ చేశా రు. శత్రువుపై దాడి చేసినట్లు దాడి చేయడం చట్టానిన చేతిలోకి తీసుకోవడమే దురదృష్టవశాత్తు అతను మరణి ంచి ఉంటే అతని క ఉటుంబం బజార్‌లో పడేదన్నారు. ప్రస్తుం అతను కోలు కోవడానికి కనీసం మూడు నెలలు పడుతుందన్నారు. కావున చట్టాన్ని చేతిలో కి తీసుకొని చంపడానికి ప్రయత్నించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవానలి బెస్త కృష్ణ కోలుకునే వరకు ఉచిత వైద్యం, వారి కుటుంబానికి పోషణకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సిద్ధం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

ఆలూరు సాంబశివారెడ్డి

.శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఏర్పాటు చేసిన 12 సంవత్సరాల నుంచి జగన్ కోసం పోరాటం చేశాం.. ఓటమి చెందినప్పుడు మరింత పట్టుదలగా పని చేశామని, గెలిచిన తర్వాత జగన్‌కు అండగా నిలిచామని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. రాప్తాడులో జరిగిన సిద్ధం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రతి కార్యకర్త, నాయకుడు గర్వంగా చెప్పుకునేలా పాలన అందిస్తున్నారన్నారు. ఈ క్రమంలో అభిమానులు, కార్యకర్తలు నాయకుల్లో జగన్ పట్ల అభిమానం రోఎఉరోజుకు రెట్టింపు అవుతూనే ఉందన్నారు. దీనికి నిదర్శనం నిన్నటి రాప్తాడు సిద్ధం సభ ప్రత్యక్షంగాను, పరోక్షంగా ప్రతి ఒక్కరూ జగన్‌పట్ల అభిమానాన్ని ప్రదర్శించడంలో పాలుపంచుకున్నారని, ఇదే ప్రేమాభిమానాలతో వచ్చే ఎన్నికల్లో పని చేసి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు.

విలేకర్లపై దాడి దుర్మార్గమైన చర్య - అఖిలపక్ష నాయకులు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల పక్ష పార్టీల నేతలు సిద్ధం బహిరంగ సభలో పత్రికా విలేకరి శ్రీకృష్ణ, అనిల్‌కుమార్‌లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. నింధితులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, మధుయాదవ్, పి.మధు, కాంగ్రెస్ పార్టీ రామ్‌చరణ్ యాదవ్, తెలుగుదేశం పార్టీ గ్రామ క మిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, సి.వెంకటేష్, పెద్ద నాగముని, సత్తి, కె.రాముడు, ఆదినారాయణ, బిఎన్.రాజు, కాయల సురేష్, ముంతా వెంకటేష్, మిట్టా పవన్, రాజాబాబు, అక్బర్, కాయల ఆదినారాయణ, జడేజా, శంకర్‌నారాయణ, అంజి, నల్లప్ప, బాలకృష్ణ, అంకన్న, నారాయణ, బెస్త కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించిన తెదేపా నాయకులు

ఫోటోగ్రాపర్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాత్రికేయులపై దాడి ప్రజాస్వామికి గొడ్డలి పెట్టు లాంటిదని తెదేపా నాయకులు పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు తెదేపా నాయకులు మాట్లాడుతూ వైసీపీ విధ్వంస వైఖరికి రాప్తా డులో నిర్వహించిన సిద్ధం సభ ఒక ప్రతీకగా నిలించిందన్నారు.ఏబీఎన్ ఫోటోగ్రాపర్ శ్రీ కృష్ణపై మూకుమ్మడిగా వైసీపీ అల్లరి మూకలు దాడి చేశారన్నారు.ఈ దాడికి పాల్పడిన వారిని చట్టం ప్రకారం శిక్షించాలని,రాష్ట్ర చరి త్రలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడు జరగలేదన్నారు.దాడి జరిగి 24 గంటలు గడుస్తున్న పోలీసులు ఇంత వరుకు పాత్రికేయుడుపై దాడి చేసిన వారిని అరెస్టు చేయలేక పోవడంపై మండిపడ్డారు.ఇప్పటికైనా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,నిందుతులపై చర్యలు తీసుకోని ఎడల తెదేపా తరుపున విలేకరుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాసులు,తెదేపా నాయకులు శశాంక్‌చౌదరి, కృష్ణమోహన్ చౌదరి, పిల్లల వేణుగోపాల్,అక్కులప్ప,అంకె ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

మరాఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మహోన్నతుడు

- పామిడిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భావసార క్షత్రీయ కులస్థులు

పామిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఛత్రపతి శివాజీగా ఖ్యాతి పొందిన శివాజీ రాజేభోంస్లే పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన మహో న్నతుడని భావసార క్షత్రీయ సమాజ్ డబ్బీదార్ ఫిర్కా అధ్యక్షులు శ్రీన వాసరావు, నాగభూషణరావు, యువజన అధ్యక్షులు జోజోడే కుమార్ కొనియాడారు. ఛత్రపతి శివాజీ 394వ జయంతోత్సవాలను పురస్కరించు కుని భావసార క్షత్రీయుల కులస్థులు సోమవారం ఆయన చిత్రపటాన్ని పురవీధులో ఊరేగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమిపైన ప్రజలపైన ప్రేమ కలిగేటట్లు విద్యా బుద్ధులు నేర్పించి చిన్నప్పటి నుండి భారత రామాయణ గాథలు చెప్పుతూ వీర లక్షణాలను మొలకింపజేసిందని తెలిపారు.

పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దనే నేర్చుకున్నాడని తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తూ అనతికాలంలో శివాజీ యుద్ధతంత్రాలలో నిష్టాతుడ య్యాడని సకల విద్యలు తెలు సుకున్న శివాజీ మరాఠా సామ్రా జ్య స్థాపనే తన లక్ష్యంగా వ్యూహా లకు పదును పెట్టడం జరిగిం ద న్నారు. హర హర మహాదేవ అం టూ శివాజీ యుద్ధరంగంలో విజృ ంబించి శత్రువులను అంత మొం దించి సూల్తానులే కాక మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుకు సైతం భయాన్ని పుట్టించిన వీరుడు అంటూ ఛత్రపతి శివాజి చరిత్రను వివరి ంచారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగు ణంగా ప్రతిఒక్కరూ ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకా ర్యక్రమంలో భావసార క్షత్రీయ కుల స్థులు జగనీ రవి, టి.టి. రమణ్‌రావు, రఘువీరరావు, ముకుందరావు, మంజు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- ఫోటో జర్నలిస్టు కృష్ణకు అన్ని విధాలుగా అండగా నిలుస్తాం - దాడికి పాల్పడిన వైసిపి మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలి - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఒల్డ్‌టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాత్రికేయులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి విధ్వంస వైఖరికి మైండ్ సెట్‌కు రాప్తాడు సిద్ధం సభ ప్రతీకంగా నిలిచిందన్నారు. ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై కావాలని వైసిపి మూకలు మూకుమ్మడిగా దాడి చేశాయన్నారు. పోలీసుల సమక్షంలో పాత్రికేయులపై దాడి జరుగుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఫోటో గ్రాఫర్ కృష్ణకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని, దాడికి పాల్పడిన వైసిపి మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక సిద్ధం సభ ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి ఒరగబెట్టిందేమిలేదన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఫోబియాతో జగన్‌రెడ్డి వణికిపోతున్నారన్నారు. కేవలం జనసేన-టిడిపిలను విమర్శించడానికి మాత్రమే పరిమితమయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తుప్పు పట్టిన వైసిపి ఫ్యాన్‌కు పవర్ కట్ చేయడం తథ్యమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఈ సారి జనసేన, టిడిపి జెండా ఎగురవేస్తామని టిసి వరుణ్ ఉద్ఘాటించారు. వైసిపి మూకల ఉడత ఊపులకు జనసైనికులు, టిడిపి కార్యకర్తలు భయపడే ప్రసక్తేలేదన్నారు. వడ్డీతో సహా తిరిగి చెల్లించేందుకు ఏ మాత్రం వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నగర ఉపాధ్యక్షులు గంధ్రి దివాకర్, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, ఇండ్ల కిరణ్‌కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూర్తి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు హుస్సేన్, దరాజ్‌బాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్, నాయకులు విజయరాయల్, ఉయద్, తదితరులు పాల్గొన్నారు.

పత్రికాస్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం కలిగించడానికే పాత్రికేయులపై దాడులు

- జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

మాట్లాడుతున్న జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం ఒల్డ్‌టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పత్రికాస్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం కలిగించడానికే వైసిపి మూకలు పాత్రికేయులపై దాడులకు పాల్పడుతున్నాయని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. సోమవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 31వరోజు సోమవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 10వ డివిజన్ రాజమ్మకాలనీలో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే వున్నాయన్నారు. జగన్‌రెడ్డి సిద్ధం సభ నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. అధికార దాహంతో ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను అష్టకష్టాలకు గురిచేస్తున్నారన్నారు. మరోవైపు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని నిరుద్యోగం , పేదరికం వైకాపా పాలనలో పెరిగిపోతోందన్నారు. మద్యపాన నిషేధం హామిని తుంగలో తొక్కి మహిళల మంగళ సూత్రాలు జగన్‌రెడ్డి తెంచాడని ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆయా వర్గాలకు చెందిన వారంతా జగన్‌రెడ్డిని ఓడించ డానికి సిద్ధంగా వున్నా రన్నారు. జగన్‌రెడ్డి జైలు జీవి తం అనుభ వించడానికి సిద్ధంగా వుండా లన్నారు. సిద్ధం సభలో కవరే జ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి దిన పత్రిక జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు విచ క్షణారహితంగా దాడి చేయ డా న్ని తీవ్రంగా ఖండి సు న్నామన్నారు. జగన్‌రెడ్డి చొక్కాలు మడతపెట్టి అనే పదాలు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి 5 అనే పదాలు పదే పదే వాడుతూ పరోక్షంగా ఉనికి గొల్పుతున్నాడని ఈ విధానం రాష్ట్ర పత్రికా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు విఘాతం కలిగిస్తుందన్నారు. వైకాపా పాలనలో ఏ ఒక్క తాగు, సాగునీటి ప్రాజెక్ట్ పూర్తి కాలేదన్నారు. వేసవికాలం మొదలవ్వకముందే రాయలసీమ నీటి ఎద్దడితో అల్లాడుతోందన్నారు. ఈ సారి జగన్‌కు బుద్ధి చెప్పడానికి రాయలసీమ ప్రాంత ప్రజలు సైతం సిద్ధంగా వున్నారన్నారు. ఖచ్చితంగా రాష్ట్రంలో వచ్చేది జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే అని సంక్షేమం అభివృద్ధి సమపాలనలో జరిగిన రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రేపు కమ్మూరులో సచివాలయం, ఆర్‌బికె కేంద్రం హెల్త్ క్లినిక్ ప్రభుత్వ కార్యాలయం ప్రారంభోత్సవం

-మండల వాలెంటీర్లకు సన్మాన సభ

- 2024 ఎన్నికల ప్రచారం ఇంటింటి కార్యక్రమం..

సభా సమావేశ స్థలమును పరిశీలిస్తున్న మండల ప్రజాప్రతినిధులు

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు

కూడేరు, ఫిబ్ర

04ATP19_04ATP19.qxd 19-02-2024 PM 11:08 Page 1

ఫోటో గ్రాఫర్‌పై దాడికి నిరసిస్తూ ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన

- ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా

ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాప్తాడులో సిద్దం సభ ప్రాంగణం వద్ద ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణ రహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎస్పీ కార్యా లయం వద్ద నిరసన చేపట్టారు. కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. గంటపాటు జరిగిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులు ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మారణాయుధాలతో శ్రీ కృష్ణను చంపేందుకు ప్రయత్నించారన్నారు. పక్కనున్న మరో ఇద్దరిపై దాడికి తెగబడ్డారు, ప్రాణా పాయం స్థితిలో అతి కష్టం మీద అక్కడి నుంచి తప్పించుకుని రాప్తాడు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారన్నారు. తీవ్రంగా గాయపడి రక్తంకారుతున్న వ్యక్తిని ఆసుపత్రికి పంపించాలన్న కనీసం మానవ్వం మరిచి దాదాపు గంట సేపు ఎలా చికిత్స అందించకుండా పోలీస్‌స్టేషన్ లోనే కూర్చోబెట్టడం దారుణమైన విషయం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జరిగిన దాడులను సీరియస్‌గా పరిగణించి తక్షణమే నింధితులను అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేస్తోందన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు ప్రభాకర్ నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు రసూల్, ఫోటోగ్రాఫర్స్ అసోషి యేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డానియల్, పయ్యావుల ప్రవీణ్, షేక్ మహ్మద్, ఎలక్ట్రా నిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్, యోగానంద, జాప్ నాయకుడు అనిల్‌కుమార్, ఏపిడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యం ర్శిలు షఫీ వుల్లా, రేపలే రామాంజినేయులు, సీనియర్ జర్నలిస్టు తలారి రామాం జినేయులు, ఏపియూ డబ్ల్యూజే యూనియన్ నాయకులుచౌడప్ప, చలపతి, పట్టుపోగుల రామాంజినేయులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించండి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్నజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరిం చాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులనూ దేశించారు. సోమవారం స్పందన్ హాలు నందు నిర్వహించి ప్రజా ఫిర్యాదుల దినోత్సవంలో జిల్లానలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 240 అర్జీలనుస్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ కొండయ్య, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామవార్డు సచివాలయాల నోడల్ అదికారి శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డిఓ భాగ్యరేఖలు పాల్గొన్నారు. అనంరతం కలెక్టర్ మాట్లాడుఉతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు లక్ష్యసాధనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 29వ తేదిలోపు ప్రాథమిక భవనాలు పూర్తయిన వాటిని ఆయా మండలాల ప్రత్యేక అధికారులు స్థానిక ఎమ్మెల్యేల అనుమతితో పండుగవాతావరణంలో ప్రారంభించాలన్నారు. రైతుభరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు 188 ఉన్నాయని వాటిని ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మార్చి 18వ తేది నుండి 10వ తరగతి పరీక్షలు నిర్వహి ంచడంజరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య బృందం, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నా రు. నిరంతర విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో 115కేంద్రాల్లో 27,555 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న సమయంలో ఓపెన్ స్కూల్ 11 కేంద్రాల్లో 10వ తరగతి,ఇంటర్మీడియట్ లకు కలిపి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 2351 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి. నాయక్, డిసిఓ కృష్ణనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, పట్టుపరి శ్రమ శాఖ అధికారి పద్మావతి, సర్వేఅండ్‌ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ ప్రతినిధి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రావు, వ్యవసాయాధికారి సుబ్బారావు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి నిర్మల, సిపిఓ విజయ్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాలతోనే గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం

- రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

- జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సచివాలయ ఉద్యోగులతో సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థతో మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు అన్నారు. సోమవారం మండల పరిధి లోని ఈస్ట్ నర్సాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం వ్యవసాయ గోదా ము భవనం అనంతరం సలకం చెరువు గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశి వారెడ్డి, సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సచివాల యాల ద్వారా గ్రామస్థాయిలోని ప్రజలకు పారదర్శకంగా పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతు ందన్నారు. సచివాలయ వ్యవస్థ ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. గ్రామా ల్లోని ప్రజలు పట్టణాలకు వెళ్లకుండా విలేజక్లీనిక్ ద్వారా ఇంటి దగ్గరకే వైద్యులను పంపి స్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాదలను ఏర్పాటు చేసి రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్ర మం లో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, సోదనపల్లి సర్పంచు గోపాల్‌రెడ్డి, సలకం చెరువు సర్పంచు ఆదినారా యణరెడ్డి, కొండయ్య, ఏపి నాటక అకాడమిచైర్మన్ సిహెచ్.ప్రమీళ, శ్రీనివాస్ నాయక్, వైఎస్ఆర్‌సిపి జిల్లా మహిళా నాయకురాలు బండి లలితా కళ్యాణి, కోరేరాము డు, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి, శివయ్య, ఎంపిడిఓ బి.రమణ, ఏఓ అన్వేష్ కుమార్, వీరారెడ్డి, జెఎసి క న్వీనర్ రమణ, తిరుపతయ్య, జెస్త గోపాల్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్టీలకు చేస్తున్న మేలును విస్తృత ప్రచారం నిర్వహించండి

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఎమ్మెల్యే అనంతను సన్మానిస్తున్న సాకే చిరంజీవి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్టీకలు జరుగుతున్న మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైస్టీ సెల్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సాకే చిరంజీవి సోమవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. తన నియామకానికి సహకరించినందుకు ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే అనంతకు కృతజ్ఞతలు తె లియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ముఖ్యమంత్రి ఎస్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఎస్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవి, టిటిడి బో ర్డు మెంబర్ వంటి పదవులలో ప్రాధాన్యత కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎస్టీలు వైసీపీ వెంటనే ఉండేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్ర, సంపంగి రామాంజినేయులు, మాజీ కార్పోరేటర్ పోతులయ్య, నాయకులు రాజునాయక్, నారాయణ, సంపంగి రాయుడు, చెంద్రాయుడు, మురళీ, మణికంఠ, సాయి, చరణ్, డాన్స్‌మాస్టర్ మురళీ, మహేష్‌రెడ్డి, సంగమేష్ తదిరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం..

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - 17 మందికి కారుణ్య నియామకాలు

కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పి సిఇఓ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ అకాల మరణం పొందిన 17 మంది ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ్య నియామకం ద్వారా సోమవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పి సీఈఓ మైకోం నదియాదేవిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఉద్యోగం పొందిన వారు జడ్పి కి పేరు తెచ్చేలా ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. పనుల నిమిత ం కార్యాలయం వద్దకు వచ్చే వారికి పదే పదే తిప్పు కోకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తు ందన్నారు. తమ పాలక వర్గ హయాంఓలనే ఉద్యోగులకు పదోన్న తులు, కారుణ్య నియామకాలు అత్యధికంగా చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ లలితా బాయి, ఏఓ నాగేంద్ర తది తరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి టీడీ కిట్టు రూ.50వేలు విరాళం

ఆలయానికి విరాళం అందజేస్తున్న టీడీ కేశవరెడ్డి

నల్లమాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త,

మండలంలోని ఎద్దులవాండ్లపల్లితాండాలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం నల్లమాడకు చెందిన వైఎస్సార్‌సీపీ యువనేత టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి(కిట్టు) రూ.50వేల విరాళాన్ని సోదరుడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి ద్వార గ్రామస్తులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి మున్ముందు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజలకు తనవంతు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో గత నాలుగేళ్ళుగా నల్లమాడ ప్రాంత ప్రజలకు ఉచిత తాగునీరుతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆదివారం రాప్తాడులో నిర్వహించిన సిద్దం సభకు విచ్చేసిన టీడీ కిట్టును గ్రామస్తులు కలిసి ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం అందించాలని కోరగా ఆయన తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొరకల రామాంజినేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన భవనం నాలుగేళ్లుగా నిరుపయోగం

నిరుపయోగంగా ఉన్న భవనంతో 45 వ సెల్ఫీ దిగుతున మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో జగన్ సర్కార్ తన వికృత విన్యాసాలతో విద్యారంగాన్ని సర్వనాశనం చేసిందని, సంస్కరణల పేరుతో పాఠశాలల సంఖ్యను కుదించి నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని మాజీ మంత్రి.టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజీలో భాగంగా పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల దుస్థితిపై సోమవారం ఆయన 45వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం సాంకేతిక విద్యను కూడా భ్రష్టు పట్టించిందన్నారు. స్థానిక పాలిటాక్నిక్ కళాశాలకు వసతుల పెంపులో భాగంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.4కోట్లతో అదనపు భవనాన్ని నిర్మించిందన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని ఆయన ప్రశ్నించారు. కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన భవనాన్ని పాలకుల నిర్లక్ష్యం కారణంగా మూలన పడేయడం అన్యాయమన్నారు. కొత్త భవనంలో విద్యార్థులకు ఉపయోగపడే అదనపు తరగతులు, హాస్టలుతో పాటు లైబ్రరీగా ఎందుకు వినియోగించడం లేదని సూటిగా ప్రశ్నించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బుద్ధులు నేర్పించాలన్న సంకల్పంతో చేసిన ప్రయత్నాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నీరు గార్చిందన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులు ఉపాధి అవకాశాలను అంది పుచ్చు కోవడానికి పాలిటెక్నిక్ కోర్సు లను ఎంపిక చేసుకుంటా రన్నారు. అలాంటి వారి కోసం నిర్మించిన భవనం పూర్తయి నాలుగేళ్లు గడిచినా కనీసం ప్రార ంభానికీ కూడా నోటుకోక పోవ డం అత్యంత బాధాకరమన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనమే సజీవ సాక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

రూ.3.80 కోట్లతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వైవిఆర్

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

బహిరంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి దోనిముక్కల గ్రామం వరకు దాదాపు 3.80 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్‌లైన్ సిసి రోడ్డును సోమవారం ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా వుండేదన్నారు. వారి సమస్యలను దృష్టిలో వుంచుకుని కేవలం రెండున్నరనెలల్లోనే శరవేగంగా రోడ్డు పూర్తి చేయడం జరిగిందన్నారు. రోడ్డు వెడల్పుకు భూమిపూజ చేసేటప్పుడు ప్రతి పక్షాలు ఎన్నికలను దృష్టిలో వుంచుకుని రోడ్డు వేస్తున్నారని విమర్శించడం జరిగిందని గుర్తు చేశారు. అంటే ఎన్నికల కన్నా ప్రజా సమస్యల పరి ష్కారమే తమకు ప్రధానమని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమలు చేస్తున్నామన్నారు. ప్రధానంగా దోని ముక్కల ప్రాంతంలో జగనన్న కాలనీలకు సంబంధించి దాదాపు 4 వేల మంది ఇళ్లు నిర్మించుకున్నారని తెలిపారు. అలాగే త్వరలోనే రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలతో పాటు లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, మాజీ మున్సిపల్‌చైర్మన్ జింకల రామాంజినేయులు, మైనార్టీ నాయకులు నూరిని జామీ, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ దేవేంద్రప్ప, సచివాలయం మండల కన్వీనర్ గోవిందనాయక్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పాటిల్ జయరామిరెడ్డి, ఆర్‌అండ్‌బి అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి తలను టీచర్ పగలగొట్టడం వాస్తవమే

డివైఈఓ విచారణలో ఒప్పుకున్న టీచర్ - విచారణ నివేదికను డిఈఓకు అందజేయనున డివైఈఓ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విచారణ చేపట్టిన డివైఈఓ

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

పదో తరగతి విద్యార్థి జగన్ అల్లరి చేస్తున్నారని ప్యాడ్(అట్ట)తో తాను కొట్టడం వాస్తవమేనని టీచర్ విజయభారతి విచారణ అధికారి ఎదుట ఒప్పుకోవడం జరిగింది. ఈ నెల 17వ తేదీ డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జగన్ అనే విద్యార్థి అల్లరి చేస్తున్నారని టీచర్ విజయభారతి ప్యాడ్(అట్ట)తో తలపై కొట్టడంతో ఆ విద్యార్థికి గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రిలో వైద్యులు తనకు మూడు కుట్లు వేశారు. ఆ విషయం తెలుసుకున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని అక్కడ ఆందోళన చేయడం జరిగింది. అయితే ఈ విషయాన్ని హెచ్ఎం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం ఆ హెచ్ఎం నిర్లక్ష్యానికి నిదర్శనం. అయితే ఈ విషయం అదే రోజు సాయంత్రం పాత్రికేయుల దృష్టికి రాగా ఇదే విషయాన్ని డిఈఓ బి.వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇందుకు డిఈఓ స్పందించి ఈ ఘటనపై విచారణ చేసి నివేదిక అందజేయాలని గుత్తి డిప్యూటి డిఈఓ శ్రీదేవిని ఆదేశించారు. డిఈఓ ఆదేశాల మేరకు డిప్యూటి డిఈఓ స్థానిక ఎంఈఓ-2 సనోవర్ బాషాతో కలిసి సోమవారం డి.హీరేహాళ్ జడ్పిహై స్కూల్‌కి వెళ్లి విచారణ చేయ డం జరిగింది. జగన్ అనే విద్యార్థి అల్లరి చేసు న్నారని ప్యాడ్(అట్ట)తో తలపై కొట్టా నని, అంత బలంగా గాయం అవు తుందని అనుకోలేదని ఆ టీచర్ విచారణ అధికారికి రాసి ఇవ్వడం జరిగింది. విచారణ నివేదికను డిఈఓకు అందజేస్తామని విచారణ అధికారి తెలిపారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఫ్యాన్‌రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్ యక్షులు బికె.పార్థసారథి అన్నా రు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బికె.మా ట్లాడుతూ.. ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవ రిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసన్నారు. బూటకపు ప్రసంగాలు కాదు దమ్ముటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి..? ఎవరి పాలన స్వర్ణయుగమో..ఎవరి పాలన రాతియుగమో తేల్చుదామన్నారు. జగన్ సిద్దం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెబుతున్నారని ఆరోపించారు. 2019 లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్స్ జగన్‌కు రాజకీయంగా చివరి ఛాన్స్ అని ఎద్దేఆ చేశారు. రూ.10 ఇచ్చి.. రూ.100 దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రవిశంకర్,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మునిమడుగు చిన్న, వెంకట రాముడు, బెల్లాల చెరువు చంద్ర, వేణు, జయరాం తదితరులు పాల్గొన్నారు .

రాబోయేకురుక్షేత్ర యుద్ధానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలకురుక్షేత్ర యుద్ధానికి సిద్ధ ంగా ఉండాలని టిడిపి శ్రేణులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లె మాట్లాడుతూ, ఈ ఐదేళ్ళలో వైసిపి పాలనలో అరాకాలు, ధైర్జన్యా లు, దోపిడీలు అధికమయ్యాయని, అన్ని వర్గాల ప్రజలు విసిగి పోయార న్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని, సార్వత్రిక ఎన్నికలు ఎంతో కీలకమని, రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. పార్టీ శ్రేణులందరూ గట్టిగా క్షేత్రస్థాయిలోకి వెళ్ళి కృషి చేయాలని, దొంగ ఓట్లతో గెలవలని వైసిపి శ్రేణులు ఏదో విధంగా తప్పుడు మార్గాలు అవలంభిస్తారని, వాటిని బలంగా ఎదుర్కోవాలన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బూత్‌లెవల్ కన్వీనర్లతో పాటు ప్రతి నాయకుడు,కార్యకర్తల ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలా కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నలుగురు బాధితులకు సిఎంఆర్ఎఫ్ కింద 24 లక్షల 30వేల రూపాయల సాయం

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని నలుగురికి వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ కింద 24 లక్షల 30 వేలు మంజూరు అయింది. ఇందులో అనంతపురం రూరల్ మండల ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన నటరాజ్ అనే వాలెంటీర్‌కు 20 లక్షలు మంజూరు అయింది. ఇందుకు సంబంధించిచెక్కును రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేతులు మీదుగా సోమవారం అందించారు. అనంతపురం రూరల్ మండలం విద్యారణ్యనగర్‌కు చెందిన వికలాంగురాలు రాచూరి ఝాన్సీ తనకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించింది. ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రిని కలిసేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితురాలు రాచూరి ఝాన్సీకి 1 లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ సూచనలతో డిఆర్ఓ అందజేశారు. బాధితురాలికి ఆరోగ్యశ్రీ కార్డు, ఇంటి పట్టా మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బాధజతురాలు ఎమ్మెల్యేను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

లోపాలు సరిచేసుకోవాలి - అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో పనులు పూర్తి చేయాలి - జిల్లా కలెక్ట